

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం


**Voice of the leader**

పెదబయలు తహసీల్దార్ శ్రీనివాసరావు బలవన్మరణం బాధాకరం. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి. ఆ సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి.



వాతావరణం

26° ~24°-32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

| ఆది | సోమ | మంగళ |
|---|---|---|
| 29° | 31° | 30° |

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# రిజర్వేషన్లు కాపాడతా

## ముస్లిం మైనార్టీలకు చంద్రబాబు హామీ

ముస్లిం మైనారిటీల రిజర్వేషన్లను కాపాడే బాధ్యత నేను తీసుకుంటాను. అందుకోసం సుప్రీం కోర్టులో మీ తరపున నేను పోరాడుతాను అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా పొన్నూరులో శుక్రవారం జరిగిన ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే 1985లో ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. తాను సిఎంగా వున్నప్పుడే ఉర్దూను రెండో అధికార భాషగా చేశానన్నారు. ముస్లింల కోసం హైదరాబాద్‌లో హజ్ హౌస్ నిర్మించడంతో పాటు ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆ యూనివర్సిటిని కర్నూలులో నిర్మించామన్నారు. టిడిపి హయాంలో 10లక్షల మందికి రంజాన్ తోఫా ఇచ్చినట్లు తెలిపారు. సంక్రాంతి కానుకను ముస్లింలకు సైతం వర్తింప చేసినట్లు చెప్పారు. టిడిపి ప్రవేశపెట్టిన దుకాన్ మకాన్, దుల్హన్ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం తొలగించిందని విమర్శించారు. ఉన్నత చదువులకోసం విదేశీ విద్యా పథకాన్ని ప్రవేశపెట్టినట్టు చెప్పారు. "పెళ్లికానుక"కు ఇచ్చిన రూ.లక్షను కూడా నిలిపివేశారన్నారు. మహిళలకు విద్యలో 33 శాతం రిజర్వేషన్ కల్పించటం మంచి ఫలితాలు ఇచ్చిందన్నారు. ముస్లిం వ్యాపారులకోసం రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేసి, రూ.లక్ష రాయితీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిం మైనారిటీల కోసం గతంలో అమలు చేసిన పథకాలన్నింటిని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అధిక సంఖ్యలో ఇంజినీరింగ్ కళాశాలలు స్థాపించినందు వల్లనే ఇక్కడి విద్యార్థు విదేశాలలో ఉన్నత స్థానాలలో కొనసాగేందుకు అవకాశం ఏర్పడిందని చంద్రబాబు వివరించారు.

> "టిడిపి అధికారంలోకి రాగానే వక్ఫ్ బోర్డు ఆస్తులు పరిరక్షిస్తాం. ముస్లిం మైనారిటీలకు రద్దుచేసిన పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తాం. మైనారిటీలకు మేలుచేసే మెరుగైన పథకాల అమలుకు విధానాలు రూపొందిస్తాం.
>
> – చంద్రబాబునాయుడు

LISTEN WATCH

**అభిప్రాయం**

గాడితప్పిన పాలనను దారిలో పెట్టగల సమర్థుడు చంద్రబాబే అని నమ్ముతున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 92% | 7% | 1% |

రేపటి ప్రశ్న : ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు సమంజసమేనా?

**చైతన్య దీపిక**




ఒక 'బోకోలా' సంస్థతో మన రాష్ట్రంలో మానవహక్కులు అద్భుతంగా ఉన్నాయని సర్వే చేయించాను, పత్రికలకు విడుదల చేద్దామా?!

# ఏపీలో రెండింతలైన రైతు ఆత్మహత్యలు

ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ఆత్మహత్యలు రెండింతలయ్యాయని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ రాజ్యసభలో శుక్రవారం ప్రకటించారు. ఈ విషయంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఏపీతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల్లోనే రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని చెప్పారు. ఈ సంఖ్య రానురాను బాగా పెరిగుతుందని మంత్రి అన్నారు. 2019లో 628 మంది, 2020లో 564 మంది 2021లో 481 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి వివరించారు. తెలంగాణలో మాత్రం రైతుల ఆత్మహత్యలు గతంతో పోలిస్తే బాగా తగ్గిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో 2017లో 246 మంది రైతుల ఆత్మహత్య చేసుకుంటే, 2021 నాటికి సంఖ్య 352కు తగ్గిందని చెప్పారు.

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE


రాష్ట్రీయం పేజీ 7



జీపీలకు ఏం చేశారని సభలు..?

ప్రజావాణి పేజీ 9



అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గం

జాతీయం పేజీ 11



కొలీజియం వివరాలు వెల్లడించం

మమేకం పేజీ 17



జోరువానలోను సుస్వాగతం

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ అన్ని రంగాల్లో విఫలమైంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలి.

– కొండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి

ఆలోచించుకోండి

ఇదే హెచ్చరిక

## వైసీపీ నేతలు తీరు మార్చుకోకపోతే కేంద్రానికి ఫిర్యాదు

ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న వైసిపి నాయకులు తమ తీరు మార్చుకోకపోతే కేంద్రప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తానని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ హెచ్చరించారు. అసెంబ్లీలో మూడు రాజధానుల బిల్లు పెట్టకుండానే పదేపదే మూడు రాజధానులు అంటూ ఉత్తరాంధ్రకు చెందిన వైసిపి నాయకులు ధర్మాన, సీదిరి, తమ్మినేని పదేపదే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

తెలుసుకోండి

## వైసీపీ పాలనలో రాష్ట్రానికి ఒరింగిందేమీలేదు

అరకు నియోజకవర్గం, డుంబ్రిగుడ మండలంలోని గసభ పంచాయతీ పరిధి లోగిలిలో పంచాయతీ టీడిపి నేతలు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరావు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను రాసుకున్నారు. వైసిపి పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు.

దమ్మారోదమ్

## డ్రగ్స్ ఏపీగా మార్చిన ఘనత జగన్‌దే: కోలా

రాష్ట్రాన్ని డ్రగ్ ఆంధ్రప్రదేశ్ మార్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ ఆరోపించారు. కురుపాం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పక్కనపెట్టి డ్రగ్స్‌కు బానిసలుగా తయారు చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ యువతపై దృష్టి పెట్టాలన్నారు.



# ఉత్సవ విగ్రహాలుగా కార్పొరేషన్ చైర్మన్‌లు

- ఆదరణ పథకం ఎందుకు రద్దు చేశారు
- పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం నియోజకవర్గం, బలిజపేట మండలం పెద్దింపేట పంచాయతీలో పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ బొబ్బిలి చిరంజీవులు, బలిజపేట మండల పార్టీ అధ్యక్షుడు పెంకి వేణు గోపాల్ నాయుడు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. పెద్దింపేటలో ప్రజల సమస్యలు తెలుసుకొన్న బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బిసిల పార్టీ అని, వైసీపీ వచ్చిన తర్వాత బిసిలకు పదవులు లేక కార్పొరేషన్‌లకు డైరెక్టర్‌లు నియమించడం తప్ప నిధులు లేవని కార్పొరేషన్ చైర్మన్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని ధ్వజమెత్తారు. బిసిల మీద ప్రేమ ఉంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో అమలు చేసిన ఆదరణ పథకం ఎందుకు నిలుపుదల చేశారని ప్రశ్నించారు. అనేక వృత్తులను అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం అనీ, ఎన్నికల ముందు జగన్ బీసీలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని వివరించారు. రాబోయే రోజుల్లో చంద్రబాబుని సీఎంని చేయాల్సిన అవసరం ఉందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.

# వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర అవస్థలు పడుతున్న పేదలు

వైసిపి ప్రభుత్వ పాలనలో పేదలు అవస్థలు పడుతున్నారని నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పత్తివాడ నారాయణ స్వామి నాయుడు అన్నారు. నెల్లిమర్లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. నారాయణ స్వామి నాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అర్హుల సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు తొలగిస్తోందని చెప్పారు. యువత ఉద్యోగాలకు దూరమవుతున్నారన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, తక్షణమే వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు.

ఇదేం పాలన

## రాష్ట్రంలో కానరాని అభివృద్ధి

రాష్ట్రంలో అభివృద్ధి కానరావడం లేదనీ, సంక్షేమం మాటున ప్రజలను వైసీపీ ప్రభుత్వం మోసగిస్తోందని నారాయణస్వామి నాయుడు అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. చంద్రబాబును సీఎం చేయాలన్నారు.




LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉత్తరాంధ్ర జోనల్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విజయనగరం పట్టణం 46వ డివిజన్ కనపాకలో ఇంటింటికి పర్యటించారు.



## వైసీపీ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలి

మాడుగుల నియోజకవర్గం, మాడుగుల మండలంలోని శంకరం పంచాయతీ పరిధిలోగల శంకరం, కృష్ణంపాలెం, సూర్యనారాయణపురం గ్రామాల్లో టీడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీజీ కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి జి శ్రీరామమూర్తి, మాజీ ఎంపీపీ ఒంద్రు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ గ్యాస్, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయనీ, రోడ్లన్నీ అధ్వాన్నంగా ఉన్నాయని, బస్సుచార్జీలు పెంచేశారని చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గిరిజనులకు 50 ఏళ్లకే పింఛను ఇచ్చారనీ, సంక్రాంతి, క్రిస్మస్ కానులు ఇచ్చారనీ, ఈ దుర్మార్గపు ప్రభుత్వం పాలన అధ్వాన్నంగా ఉందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడిపిని అధికారంలోకి తీసుకురావాలని, చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. పేరపు కొండబాబు, గంగునాయుడు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

> నవరత్నాల పేరుతో రాష్ట్రాన్ని సీఎం జగన్ అప్పులపాలు చేశాడు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా బీసీలు ఆయనను నమ్మరు. వారు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.
>
> -బడేటి రాధాకృష్ణయ్య, ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి



# ఒక్క ఛాన్స్ అంటూ మోసం, వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు

-పిఠాపురంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'
- టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం నియోజకవర్గంలో పలు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే వర్మ ఆదేశాల మేరకు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల, టౌన్ ప్రెసిడెంట్‌లు, క్లస్టర్స్ ఇంచార్జులు నిర్వహించారు. పిఠాపురం మండలం మల్లం, రాయవరం, రాపర్తి, నవఖండ్రావాడ, చిత్రాడ, పిఠాపురం టౌన్ 15వ వార్డు, జగ్గయ్య చెరువు గ్రామాలలో ఇంటికి వెళ్లి జగన్ ఒక్క చాన్స్ అని చెప్పి ప్రజలను మోసం చేశారని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వర్మ చిత్రాడ ఎస్‌సి పేటలో జరిగే కార్యక్రమంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించితేనే రాష్ట్రం బాగుంటుందని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.



LISTEN

పిఠాపురంలో జరిగిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో అల్లుమల్లు విజయ్ కుమార్, బర్ల అప్పారావు, అడ్డగార్ల శివ, రొంగల శ్రీనువాస్, బస్వా నాగ సత్తులు, మిడతాడ బాబులు, కేతరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను దూరం చేయడమే టిడిపి లక్ష్యం: ఆదిరెడ్డి

ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను దూరం చేయడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. రాజమండ్రి 36వ డివిజన్ రామచంద్రరావు పేటలో జరిగిన డ్రైనేజీ నిర్మాణాన్ని స్థానిక టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. డివిజన్‌లోని ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ గత పాలక మండలిలో తీర్మానం చేసినా ఇప్పటివరకు డ్రైనేజి నిర్మాణం జరగలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తప్పితే జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు.

వివరించేందుకే

### అన్నింటా ప్రభుత్వం విఫలం

రాజమండ్రి సిటీ నియోజకవర్గం 11వ డివిజన్‌లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డివిజన్ కమిటీ, సభ్యులు పాల్గొన్నారు. డివిజన్‌లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.

ఆవేదన

## నవరత్నాల పేరుతో అప్పులపాలు చేశారు:బడేటి చంటి

నవరత్నాల పేరుతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపితేనే రాష్ట్రానికి పట్టిన శని వదులుతుందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇంఛార్జీ బడేటి చంటి పేర్కొన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా 28వ డివిజన్ బిడి కాలనీ చెరువుగట్టు సెంటర్ మూడు బొమ్మల వద్ద రచ్చబండ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్ళిన బడేటి చంటి ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి పార్టీ తరుపున పోరాడతామని చెప్పారు. తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.



LISTEN

తుని మండలం కుమ్మరిలోవ గ్రామంలో పోతల రాంబాబు, రామనాయుడు అధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో యనమల కృష్ణుడు

సంక్షిప్తం

విసిగిపోయి

### ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయింది

రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని నూజివీడు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ఆగిరిపల్లి మండలం, సీతారాంపురం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. జగన్‌మోహన్ రెడ్డి వచ్చాక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 26 శాతానికి తగ్గించారని, బిసిలు గమనిస్తున్నారన్నారు.

ఇదేమి పాలన

### వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం: నిమ్మకాయల

వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి శూన్యంలోకి వెళ్లిపోయిందని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై పెద్దాపురం పట్టణ పరిధిలో 9.10.11.12 వార్డులో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా వార్డుల్లో తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి పాలనలో అభివృద్ధి కనుచూపుమేరలో కనిపించడం లేదన్నారు.

ప్రజా చైతన్యం

### తణుకులో తెలుగు మహిళ మాటామంతి

తణుకు నియోజవర్గం మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ సూచనల మేరకు తెలుగు మహిళ మాటామంతి కార్యక్రమంలో భాగంగా తణుకు పట్టణం 6వ వార్డులో మాజీ మహిళా కౌన్సిలర్‌లు తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాళ్లతో ప్రతీ ఇంటికీ వెళుతూ మాట మంతి కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, అరాచకాలను ప్రజలకు తెలియజేశారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

> అసమర్థ, అవినీతి పాలనతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 15 రోజుల నుంచి ఆరబెట్టినా రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని కొనే నాథుడు లేడు.
>
> – రావి వెంకటేశ్వరరావు, టీడీపీ గుడివాడ ఇన్‌చార్జి



# పండుగలా మారిన పొన్నూరు, అడుగడుగునా జనహోరు

ప్రభంజనం

టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనతో ఉమ్మడి గుంటూరు జిల్లా కేడర్‌లో ఉత్సాహం నెలకొంది. ఎక్కడచూసినా పండుగ వాతావరణం కనిపిస్తోంది. పొన్నూరు, బాపట్లలో చంద్రబాబు పర్యటన షెడ్యూల్ ఖరారైనప్పటి నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు సైన్యమై కదిలారు. అధినేతకు ఘనస్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక వాహనాల్లో ప్రయాణానికి సిద్ధమయ్యారు. గురువారం పొన్నూరులో జరిగిన చంద్రబాబు పర్యటనకు భారీగా తరలివచ్చారు. రైతులు పొలం పనులకు సెలవు ప్రకటించి మరీ ట్రాక్టర్లలో చంద్రబాబు పర్యటనకు రావడం విశేషం. ఫలితంగా పెదకాకాని నుంచి బుడంపాడు, నారాకోడూరు, చేబ్రోలు మీదుగా పొన్నూరు వరకూ 40 కిలోమీటర్ల వరకు సాగిన యాత్ర అడుగడుగునా జనసందోహం కనిపించింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అధినేత చేసిన ప్రసంగం పార్టీ కేడర్‌తో పాటు ప్రజల్లోనూ ఉత్సాహం నింపింది. చాలాచోట్ల మహిళలు హారతులు పట్టగా, రైతులు పూలవర్షం కురిపించారు. బైకుల ర్యాలీలు, ట్రాక్టర్ల కోలాహలం, పసుపు జెండాల రెపరెపలతో పొన్నూరు పండుగలా మారిపోయింది.

పన్నాగం

## కుటిల యత్నాలకు పోలీసుల బ్రేక్

చంద్రబాబు పర్యటనను ఎలాగైనా అడ్డుకోవాలని వైసీపీ విఫలయత్నాలు చేసింది. పొన్నూరు వద్ద నిరసన బ్యానర్లు కట్టింది. ముందే పసిగట్టిన టిడిపి కార్యకర్తలు వాటిని తొలగించారు. వైసీపీ కార్యకర్తలు రాకుండా పోలీసులు అడ్డుపడ్డారు.

సంక్షిప్తంగా..

యజ్ఞం

## 135వ రోజులుగా నిర్విరామంగా అన్న ప్రసాదం

టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ శుక్రవారం 135వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ కార్యాలయాలు, కాలేజీ విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకుల ఉద్యోగులు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు వచ్చి ఇక్కడ ఆకలి తీర్చుకుంటున్నారు. నిర్విరామంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో రోజుకు 670 మందికి కడుపునిండా భోజనం పెడుతున్నారు.

ప్రచారం

## బీసీలకు ఏం చేశారని జయహో సభలు?

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా టిడిపి పెడన ఇన్‌చార్జి కాగిత కృష్ణప్రసాద్ శుక్రవారం స్థానిక 6, 7 వార్డుల్లో పర్యటించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు కూడా పాల్గొన్నారు. ఇంటింటికీ కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ బీసీలకు చైర్మన్ పదవులు ఇచ్చి, ఆఫీసులు కానీ, కుర్చీలు కానీ ఏర్పాటు చేయలేని దౌర్భాగ్య ప్రభుత్వం బీసీల కోసం సభ పెట్టడం విడ్డూరమన్నారు.

ఆగ్రహం

## బీసీల సభ కాదు.. దగాకోర్ల సభ : టిడిపి మండిపాటు

జగన్ నిర్వహించింది బీసీల సభ కాదు.. దగాకోర్ల సభ అని టిడిపి బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. విజయవాడ తూర్పు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇస్త్రీ పెట్టెలు, షేవింగ్ కిట్లు, కుట్టు మిషన్లు అంటూ ఎగతాళిగా, హేళనగా మాట్లాడటం బీసీలను అవమానపరచడం కాదా అని ప్రశ్నించారు. 1,63,000 కోట్లు బీసీలకు కేటాయించామనడం విడ్డూరంగా ఉందని, శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.



LISTEN

తానా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో రాజమండ్రి రూరల్ తొర్రేడు జీఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గ్రేస్ ఫౌండేషన్ క్యాన్సర్ క్యాంపులో జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్యే బుచ్చియ్య చౌదరి



LISTEN

'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా టిడిపి సత్తెనపల్లి నాయకుడు కోడెల శివరామ్ శుక్రవారం సత్తెనపల్లిలో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

ఫైర్

## అన్నపూర్ణలాంటి రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు నిలయం చేశారు

అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రప్రదేశ్‌ను వైసిపి ప్రభుత్వం డ్రగ్స్‌కు నిలయంగా మార్చిందని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదికలో డ్రగ్స్ పట్టుబడిన రాష్ట్రాల జాబితాలో ఏపీ టాప్‌లో ఉందన్నారు. 18,267 కేజీల డ్రగ్స్‌ను, 1,057 కేజీల గంజాయిని, రూ.97 కోట్ల విలువైన 165 టన్నుల ఎర్రచందనం స్మగ్లింగ్ ఏపీలోనే జరిగిందన్నారు. టిడిపి పాలనలో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉండగా, నేడు గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాలో మొదటి స్థానానికి చేరుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ అక్రమ సంపాదన కోసం అధికారపక్ష నాయకులు రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ మాఫియాను పెంచి పోషిస్తూ జాతిని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉద్యోగం, ఉపాధి లేని నిరుద్యోగులు భవిష్యత్తుపై నిరాశ నిస్పృహలకు లోనై, మత్తు పదార్థాలకు బానిసలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించడానికే ఏపీలో పోలీసులున్నారని మండిపడ్డారు.

# దక్షిణ కోస్తా

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ అసమర్థ, అవినీతి పాలనతో అన్ని వర్గాల ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారు. సంక్షేమం మాటున ప్రజలను మోసగిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలి.
- దామచర్ల జనార్దన్, మాజీ ఎమ్మెల్యే

ఆలోచించండి

ఇలాగైతే ఎలా

## రాష్ట్రంలో పేదలు పస్తులుండాల్సి వస్తోంది

జగన్ పాలనలో రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీడీపీ సీఎస్‌పురం మడల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. రాష్ట్రంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగియాని. పేదలు పస్తులుండాల్సి వస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి, చంద్రబాబును సీఎం చేయాలని పిలుపునిచ్చారు.

తెలుసుకోండి

## సీఎంని బ్లాక్‌మెయిల్ చేస్తున్న కోటంరెడ్డి

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తనకు ఐదు సర్వేలు అనుకూలంగా వచ్చాయని తన సీటు కోసం సీఎం జగన్‌ని బ్లాక్ మెయిలింగ్ చేస్తున్నారని టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆరోపించారు. నెల్లూరు రూరల్ సీటును వీపీఆర్ కుటుంబం, లేదా ఆనం కుటుంబానికి ఇస్తారన్న భయంతో కోటంరెడ్డి ఈ డ్రామాకు తెరరేపారన్నారు.

టార్చ్‌బేరర్

## చంద్రబాబు ముందుచూపుతోనే పరిశ్రమలు

తిరుపతి జిల్లా, డక్కిలి మండలం మిట్టపాళెంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. చంద్రబాబు ముందుచూపుతోనే హైటెక్ సిటీ, పరిశ్రమలు తీసుకు వచ్చారని చెప్పారు. ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు వచ్చాయంటే చంద్రబాబుతోనే సాధ్యమైందన్నారు. మూడేళ్ల తరువాత వైసిపికి బీసీలు గుర్తురావడం విచిత్రమన్నారు.



LISTEN

ప్రకాశం జిల్లా రౌతు పల్లె గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ముత్తుముల

# సంక్షేమం పేరుతో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఆర్థిక దోపిడీ

చేసింది శూన్యం

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా 6వ రోజు, గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ప్రకాశం జిల్లా, కొమరోలు మండలం, రాజుపాలెం పంచాయతీలోని, రౌతుపల్లె గ్రామంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని రాతపూర్వకంగా నమోదు చేసుకున్నారు. రాష్ట్రంలో జగన్ పాలనలో పేద, బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనలో ధరలు ఆకాశాన్ని అంటాయని, పెరిగిన ధరలతో పేదల బతుకులు అధో పాతాళానికి వెళ్లాయని అన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించామనీ, ఏ ఒక్క రోజు ధరలను పెంచలేదని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. నేడు నవరత్నాల పేరుతో సంక్షేమం చేస్తున్నామని చెప్పి, పేదల నెత్తిన ఆర్థిక భారం మోపటం ప్రజా సంక్షేమం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇసుక, సిమెంట్ ధరలను వంద రెట్లు పెంచి కార్మికులను రోడ్డు పాలు చేశారని, నిత్యావసరాలు, వంట గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. పెంచిన ధరలతో వచ్చే ఆదాయం సరిపోక, చెత్త పై కూడా పన్ను వేసిన చెత్త ప్రభుత్వం వైసీపీ అని, వీరి అధికార దాహానికి రాష్ట్రంలోని ప్రజలంతా ఆర్థికంగా నష్టపోయారని ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు.

ఇది... కరెక్ట్

## వైసీపీని చిత్తుగా ఓడించడం ఖాయం

రాష్ట్రంలో దోపిడీలతో జేబులు నింపుకొనే వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి ఇంటికి సాగనంపటం ఖాయమన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం ఘన విజయం తథ్యం అన్నారు.




LISTEN

కనిగిరి నియోజకవర్గం, హనుమంతునిపాడు మండలం సీతారాంపురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## వైసీపీ పాలనకు చరమగీతం పాడండి

మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' మార్కాపురం పట్టణంలోని 11వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా ఎదురేగి కందులకు స్వాగతం పలికారు. వైసీపీ చెత్తపాలనకు చెరమగీతం పాడుతామని సామాన్య ప్రజలు ముందుకు వస్తున్నారని నారాయణ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలనలో నిత్యావసరాలు నుంచి చెత్త వరకు ప్రతి దానిమీద పన్నులు వేసి పీడిస్తున్నారని, త్వరలో టిడిపి ప్రభుత్వం వస్తుందని, అప్పుడు ప్రత్యేక జిల్లా సాధించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. టిడిపి నాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మూడున్నరేళ్లలో ప్రజలకు ఏం చేయకపోగా, ధరలను అమాంతం పెంచేశారు.

– గౌరు చరిత, టిడిపి పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి



సంక్షిప్తంగా..

ఆవేదన

## ధరల పెంపుతో సామాన్యులకు అన్నీ ఇబ్బందులే..

శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని ఇనగళూరు పంచాయతీ తొనసణపల్లిలో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' జరిగింది. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు కట్టుకోడానికి ఇసుక లేదని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, సామాన్యుల పరిస్థితి ఘోరంగా మారిందన్నారు.

ఆందోళన

## ప్రభుత్వ అరాచక పాలనతో ప్రజలు విసుగు చెందారు..

వైసిపి దౌర్జన్యాలకు ఏమాత్రం భయపడేది లేదని, ప్రభుత్వ అరాచక పాలనతో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' అంటూ ప్రజలు విసుగు చెందారని మాజీమంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక టీడీపి కార్యాలయంలో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. పెరిగిన నిత్యావసరాల ధరలతో సామాన్యులు ఆర్థికంగా చితికిపోయారన్నారు.

నిరసన

## తంబళ్లపల్లెలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..'

టిడిపి తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లి పంచాయతీలో మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం జరిగింది. రైతుల సమస్యలు, ఇసుక అక్రమ విధానం, విద్యుత్ చార్జీల పెంపు, దాడులు, భూకబ్జాలు, రోడ్ల సమస్యలు, అవినీతి, మహిళలకు రక్షణ లేకపోవడం వంటి సమస్యలను ప్రజలకు వివరించారు.



LISTEN

రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు నిలయంగా మార్చారంటూ పలు దినపత్రికల్లో వచ్చిన పేపర్ క్లిప్పింగులను ప్రదర్శిస్తున్న తెలుగు యువత నేతలు.తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సమావేశమై ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.

మండిపాటు

## టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కమలమ్మ అరెస్టు

తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని దూషించారంటూ టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర మహిళా కార్యదర్శి కమలమ్మను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, సెక్షన్ 41 ప్రకారం నోటీసులు ఇవ్వకుండా కమలమ్మను అదుపులోకి తీసుకోవడంపై తాడిపత్రి కోర్టు అక్షింతలు వేసింది. ఈ నేపథ్యంలో కమలమ్మ మాట్లాడుతూ కోర్టు నుంచి బయటకు వచ్చాక తాడిపత్రి డీఎస్పీ చైతన్య రాసలీలలు బయటపెడతానని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో 24 గంటలు గడవక ముందే 307 కేసు కింద కమలమ్మను మళ్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# చంద్రబాబును సీఎం చేసుకుంటేనే మనకు భవిష్యత్తు : మాదినేని

మూడున్నరేళ్లలో మంత్రి ఇలాఖాలో పెరిగిన దోపిడి

ఈ ప్రభుత్వంలో మనం వినాశనం అయ్యామని తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటేనే మన పిల్లల, మన ప్రాంత భవిష్యత్తు అని కల్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి ఉమామహేశ్వర నాయుడు అన్నారు. అనంతపురం జిల్లా కల్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలంలోని కోనాపురంలో సర్పంచ్ మల్లెల వనిత ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మామహేశ్వర నాయుడు ఇంటింటికి తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు.

సాయం కోసం

### అవినీతికి తెరలేపిన మంత్రి

ఎక్కడైనా అభివృద్ధి చేసి చూపించాలి కానీ ఇక్కడ మాత్రం మంత్రి ఉషశ్రీ చరణ్ అవినీతి, దోపిడీ, దౌర్జన్యానికి తెరలేపిందని ఉమామహేశ్వర నాయుడు ఆరోపించారు. మూడున్నరేళ్లలో అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు.

కల్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలు ఒక్క ఓటు వేసి గెలిపించిన పాపానికి మంత్రి ఉషశ్రీ చరణ్ మన సంపదతో ఈ ప్రాంతాన్ని అంతటినీ లూటీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఈ సందర్భంగా ఉమా మహేశ్వర నాయుడు ఆరోపించారు. ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చేసి రాష్ట్రాన్ని అథోగతి పాలు చేసిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా ధర్మవరంలోని బత్తలపల్లిలో స్థానికులతో మాట్లాడుతున్న టిడిపి ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై కక్ష సాధిస్తోంది. ఓవైపు బీసీలపై అక్రమ కేసులు, అరెస్టులు చూపిస్తూ, మరోవైపు జయహో సభలు నిర్వహించడం సిగ్గుచేటు.

- నారా లోకేష్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

బాపట్లలో శుక్రవారం నిర్వహించిన ఇందేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

బాపట్లలో జనహోరు

# రాణీ రుద్రమలా కదిలిరండి

## మహిళలకు చంద్రబాబు పిలుపు
## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి విశేష స్పందన

మహిళలంతా రాణీ రుద్రమదేవి లలా కదలివచ్చి రాష్ట్రాన్ని కాపాడటం లో భాగస్వామ్యం కావాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి బాపట్లలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ టిడిపి హయాంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ను కల్పించిన కారణంగానే అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని చెప్పారు. పురుషులకంటే ఎక్కువ వేతనం పొందే స్థాయిలో మహిళలు ఉన్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రం సంక్షోభంలో కూరుకుపోయిందని చెప్పారు. నిత్యావసరాల ధరలు అన్నీ విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ముఖ్యమంత్రి ప్రజలకు రూ.10 ఇచ్చినట్లు నటించి రూ.100 దోచేస్తున్నాడని చెప్పారు. జగన్ చేస్తున్న దోపిడీ ప్రజలందరికీ తెలిసి పోయిందన్నారు. కిరాణా షాపులోనూ ఆన్ లైన్ చెల్లింపులు వున్నప్పుడు, మద్యం షాపుల్లో ఎందుకు పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. ఏ క్షణంలో ఎన్నికలు జరిగినా వైసీపీ ఘోర పరాజయం కాక తప్పదన్నారు. 2014 విభజన సమయంలో రెండు ప్రాంతాలకు సమన్యాయం చేయాలని పట్టుబట్టినట్లు చెప్పారు. విభజనలో ఎన్నో ఇబ్బందులు వున్నప్పటికీ, ఆ ప్రభావం ప్రజలపై పడకుండా పాలన సాగించినట్లు తెలిపారు. టిడిపి హయాంలో రహదారులు ఎలా వున్నాయి? ఇప్పుడు ఎలా వున్నాయి? ఒకసారి బేరీజు వేసుకొని చూడాలన్నారు. రాష్ట్రాన్ని కాపాడాలన్న సంకల్పం తోనే పోరాడుతున్నా అని చంద్రబాబు చెప్పారు. హైదరాబాద్ తరహాలో అమరావతిని సిద్ధం చేయాలని చూస్తే, జగన్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. అమరావతి బిల్లు పెట్టినప్పుడు శాసనసభలో వున్న జగన్ తర్వాత మాటమార్చారన్నారు. నిన్నమొన్నటి వరకు ప్రపంచమంతా అమరావతిని ఆసక్తిగా చూసిందని చెప్పారు.

ప్రశ్నకు జవాబు

## ఏ.కొండూరు సమస్యపై లోక్‌సభలో చర్చ

ఎన్టీఆర్ జిల్లాలోని ఏ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధి బాధితుల సమస్యను విజయవాడ ఎంపి కేశినేని నాని లోక్‌సభలో లేవనెత్తారు. ఎంపీ పేర్కొన్న ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి పవార్ సమాధానమిచ్చారు. ఏ.కొండూరు ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో 6 పడకల డయాలిసిస్ యూనిట్ ఏర్పాటుకు పాలనాపరమైన అనుమతులు ఇచ్చామని, మండలం చుట్టుపక్కల ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాలుగు డయాలిసిస్ యూనిట్లు ఉన్నట్లు తెలిపిన కేంద్ర మంత్రి జాతీయ జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ఏ.కొండూరులోని జనావాసాలకు రక్షిత మంచినీరు అందించడానికి రూ.38 కోట్లతో పథకాలు రూపుదిద్దుకుంటున్నాయని సమాధానమిచ్చారు.

ఆగ్రహం

## బీసీలకు ఏం చేశారని సభలు..?

జగన్ బీసీల ద్రోహి అని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు అన్నారు. బీసీలకు ఏం చేశారని జయహో సభలు నిర్వహించారని మండిపడ్డారు. మచిలీపట్నంలో శుక్రవారం కొనకళ్లతో పాటు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విలేకరులతో మాట్లాడారు. జగన్ అరాచకాలను బీసీలు గమనిస్తున్నారని, త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బందరు పోర్టు విషయంలో ఎమ్మెల్యే పేర్ని నాని, ఎంపీ బాలశౌరి పరస్పర విరుద్ధ ప్రకటనలు చేయడం హాస్యాస్పదమన్నారు.



చలిపంజా

## పడిపోతున్న పగటి ఉష్ణోగ్రతలు

దేశంలో పగటి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. దేశవ్యాప్తంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 20 డిగ్రీ సెల్సియస్ దిగువకు పడిపోయాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక ఉత్తరాది రాష్ట్రాల్లో అయితే 15 డిగ్రీ సెల్సియస్ కంటే తక్కువగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని ఐఎండీ వెల్లడించింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ సిటీలో శుక్రవారం అత్యంత అల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. తుఫాను ప్రభావంతో ఆంధ్రపై చలి ప్రభావం ఎక్కువ అని తెలిపింది.

# జోరువానలో పెనుమూలిలో లోకేష్ పర్యటన

దుగ్గిరాల మండలం పెనుమూలి గ్రామంలో శుక్రవారం రాత్రి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటన జోరున కురుస్తున్న వానలో సాగింది. గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపేసినా 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం కొనసాగించారు. ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. వైసీపీకి మద్దతు ఇవ్వడంలేదన్న కారణంతో తమపై అక్రమ కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. కాగా, లోకేష్ సమక్షంలో ఉండవల్లిలోని నివాసంలో మాజీ సర్పంచ్ బయ్యాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు టీడీపీలో చేరారు.



LISTEN

పెనుమూలిలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న నారా లోకేష్

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1946



స్వాతంత్ర్య సమరయోధుడు, ఉమ్మడి మద్రాసు రాష్ట్ర మాజీ సీఎం చక్రవర్తి రాజగోపాలాచారి జయంతి. అందరూ రాజాజీ అని పిలుస్తారు.

వసంతాల తెలుగుదేశం

# చైతన్యరథం

శనివారం, 10 డిసెంబర్ 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



1983లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి తరలివచ్చిన అశేష జనవాహిని

## టెండర్ల డ్రామా నాణ్యతకు బై బై

వైసిపి ప్రభుత్వం ఏ పని చేసిన జగమే మాయ మాదిరిగా ఉంటుంది అందులో ప్రభుత్వ పెద్దలకు పెద్ద ప్రయోజనమే ఉంటుంది. ఇందుకు తాజా ఉదాహరణ అంగన్ వాడీలకు సరుకులు సరఫరా చేసే టెండర్ వ్యవహారం. ఈ కేంద్రాలకు మూడేళ్లుగా ఒకే కంపెనీ సరుకులు సరఫరా చేస్తున్నది. ఈ కంపెనీ కూడా వైసిపి  పెద్దల నిర్వహణలో ఉన్నది కావడం గమమార్గం. ఏం జరిగిందో ఏమో గానీ ఆ సరుకులలో నాణ్యత ఉండడం లేదన్న విషయం తెరపైకి తెచ్చారు. అందుకు ఒక కమిటీ వేసి దాని సలహా మేరకు కొత్తగా టెండర్లు పిలవాలని నిర్ణయించారు. ఇంతవరకు బాగానే ఉంది ఇందులో ఒక మెలిక పెట్టారు. టెండర్ దారులు కొత్తవారై ఉండాలంటూనే  సరుకుల సరఫరాలో రెండేళ్ల అనుభవం  తప్పనిసరి అన్నది దాని సారాంశం. కొత్తవారు అంటారు, అనుభవం కావాలంటారు. ఇదేమి విచిత్రమో అర్థం కాదు. ఎవరికి లాభం చేయడానికో తెలియదు. కొత్త మెలికతో టెండర్లు దాఖలికు ఎవరు ముందుకు రాలేదు. దానితో వాటిని రద్దుచేసి మళ్లీ ఆహ్వానించారు ఈ డ్రామా అంతా ఎందుకని ఎందుకన్నది అంటూ బట్టని ప్రశ్న. అంగన్ వాడీలలో సరుకులు చేసే పథకాల్లో కేంద్రం మాట ఎక్కువగా ఉంటుంది. అందువల్ల బిల్లులు సకాలంలో చేతికి అందుతాయి.ఇలా చేస్తే మొదటి నుంచి సరఫరా చేస్తున్న కంపెనీకి ఇంత చేసి మొదటి నుంచి సరఫరా చేస్తున్నా కంపెనీ ఇవ్వాలని నిర్ణయించారు. అంటే నాణ్యతకు తిలోదకాలు ఇచ్చినట్టే కదా. మరి అటువంటి అప్పుడు ఈ డ్రామా అంతా ఎందుకట?

## పోలీసుల సంక్షేమం ఉత్త మాటలే

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీసుల సంక్షేమానికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్టు అటు ప్రభుత్వం. ఇటు పోలీస్ అధికారుల సంఘం ఊదర గొడుతున్నాయి. ప్రకటనలు చేస్తారే గాని ఆచరణను మాత్రం గాలికి వదిలేస్తారు. ఎన్నికల ప్రచార సమయంలో పోలీసులకు వీక్లీ ఆఫ్ ఇస్తామంటూ జగన్ హామీ ఇచ్చారు. అధికారం చేపట్టాక ఆ విషయమే మర్చిపోయారు. 13 జిల్లాలు 26 అయ్యాక పోలీసులపై పని భారం బాగా పెరిగింది. ఈ ఒత్తిడి వల్ల తరచు అనారోగ్యానికి గురవుతున్నామని పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైన ఆసుపత్రులకు తీసుకొని వెళ్లే తీరిక కూడా ఉండడం లేదని బాధపడుతున్నారు.

# బ్లాక్ చెయిన్ టెక్నాలజీకి మార్గదర్శనం చూపిన చంద్రబాబు




ఎస్.ఎస్.ప్రసాద్

పాలనా వ్యవహారాల్లో అత్యంత భద్రమైన బ్లాక్ చైన్ టెక్నాలజీని దేశంలో మొట్ట మొదటిగా ప్రవేశపెట్టింది ఆంధ్రప్రదేశ్ లోనే.. అదీ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే. రాష్ట్రంలో బ్లాక్ చైన్ టెక్నాలజీని తొలి సారిగా రెవెన్యూ, రవాణా శాఖలలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారాయన. బ్లాక్ చైన్ టెక్నాలజీదే భవిష్యత్ అంతా అని అప్పట్లోనే చంద్రబాబు చెప్పారు. కొద్దిమంది దార్శనికులకే ఆ మాటలు అర్థమయ్యాయి. మిగిలిన వారెవరూ అంతగా పట్టించుకోలేదు. బ్లాక్ చెయిన్,



బిగ్‌డేటా అనలైటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఎన్నో స్టార్ట్ అప్ కంపెనీలు ఏర్పాటయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం అప్పట్లో ప్రవేశపెట్టింగ్ ఈ-గవర్నెన్స్ విధానానికి కూడా ఈ బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగించేవారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ రంగాలలో బ్లాక్ చైన్ టెక్నాలజీ  విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ రూపీ విధానానికి కూడా ఈ టెక్నాలజీనే ఆధారం. దీని వల్ల దేశంలో ఆర్థిక సంస్కరణలు కొత్త పుంతలు తొక్కే అవకాశముంది. ప్రభుత్వాలకు భూ రికార్డుల నిర్వహణ అనేది కత్తిమీద సాములాంటిది. బ్లాక్ చైన్ టెక్నాలజీ ఆధారంగా రికార్డులు నిర్వహిస్తే పని ఎంతో సులువవుతుందని అధికారులు చెబుతున్నారు. దీనిలో విశ్వసనీయత, కచ్చితత్వం అధికంగా ఉంటుంది. వివిధ రకాల మోసాలు, హ్యాకింగ్‌లకు అడ్డుకట్ట వేయవచ్చు. ఆర్థిక, పాలనా పరమైన లావాదేవీలు అన్నీ పూర్తి నియంత్రణలో ఉంటాయి. రెవెన్యూ, భూ రికార్డులతో పాటు, ఓటర్ డేటా, పౌరుల ఆరోగ్య డేటా వంటి వాటిని బ్లాక్ చైన్ టెక్నాలజీని ఉపయోగించి సమర్థంగా నిర్వహించే ఆస్కారం ఉంటుంది. బ్యాంకుల నుంచి రైతులు సులభంగా రుణాలు పొందేందుకు ఉపయోగపడుతుంది. ఆరోగ్య పరీక్షలను ఈ విధానంలో నమోదు చేస్తే, తర్వాత అదే రకమై పరీక్ష

WATCH

LISTEN

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/




బీసీ వర్గాల కళ్లు కప్పేందుకు నిధులు, విధులు లేని 50కు పైగా కార్పొరేషన్లు పెట్టడం సిగ్గుచేటు. జగన్ పులి చర్మం కప్పుకున్న పిల్లి. ఉద్దేశపూర్వకంగానే బిసిలను అణగదొక్కుతున్నారు.

- బచ్చుల అర్జునుడు, ఎమ్మెల్సీ

## ఏమన్నారంటే



### అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గం: అచ్చెన్నాయుడు

దళిత మహిళపై కక్షకట్టి అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత మహిళ కమలమ్మపై పెట్టిన అక్రమ కేసును వ్యతిరేకిస్తూ శుక్రవారం ఆయన మాట్లాడారు. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆయన కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి అరాచకాలు తారస్థాయికి చేరాయి. అందుకే కమలమ్మపై అక్రమకేసు పెట్టారు. డీఎస్పీ చైతన్య చట్టాన్ని తుంగలో త్రొక్కుతున్నాడు. గతంలోనూ అనేక మంది టిడిపి కార్యకర్తలపై, నాయకులపై అక్రమకేసులు బనాయించాడు. అధికారం శాశ్వతం కాదని పెద్దారెడ్డి గుర్తుంచుకోవాలి.



### వైసీపీ ప్రభుత్వంలో పెరిగిన హత్యలు అత్యాచారాలు : గద్దె

వైసీపీ ప్రభుత్వంలో హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ విమర్శించారు. శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పుట్టరోడ్డులో ఆయన పర్యటనలో మాట్లాడారు. తమకు ఏదో చేస్తాడనే నమ్మకంతో అన్ని వర్గాల వారు జగన్ కు ఓటు వేసి గెలిపిస్తే, జగన్ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మంచి చేయడం మరిచారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు జగన్ పాలన కంటకింపుగా మారిందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలు నాశనం అయిపోయేలా, జగన్ ఒక్కడే సంపన్నుడుగా ఉండాలనే ధోరణిలో పరిపాలన సాగిస్తున్నారన్నారు.



### బిసిలపై దాడులు చేసింది మీరు కాదా?: కొల్లు రవీంద్ర

రాష్ట్రంలోని అనేక మంది బిసిలపై దాడులు చేసింది వైసిపి ప్రభుత్వం కాదా? అని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. మచిలీపట్నంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బిసిలపై జరుగుతున్న దాడులపై నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిసిలకు అన్యాయం చేస్తూ జయహో బిసి అని సభ నిర్వహించడం సిగ్గుచేటని అన్నారు. బిసిలకు రావాల్సిన నామినేటెడ్ పదవులను కూడా సొంత సామాజిక వర్గానికి పందేరం చేసి, బిసిలకు అన్యాయం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. నామినేటెడ్ పదవులు బిసిలకు ఎంతమందికి ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



### రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది: దేవినేని ఉమా

రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ధరలు పెరిగిపోయాయని, రోడ్ల పరిస్థితి అయితే అధ్వానంగా ఉందని, పంచాయతీల్లో నిధులు లేకుండా చేశారని, నిధులు లేకుండా గ్రామాలు అభివృద్ధి ఎలా అవుతాయని విమర్శించారు. నిలకడలేని పాలనతో ప్రజలు కష్టాలు పడుతున్నారన్నారు. కరెంట్ చార్జీలు శ్లాబులు మార్చి అడ్డగోలుగా బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు మీద రాష్ట్ర ప్రభుత్వ పన్నులు, సెస్ వ్యాట్ తగ్గించలేని అసమర్థ సీఎం జగన్ అని విమర్శించారు.

## ఇదేం ఖర్మ




LISTEN

'ఇదేం ఖర్మ' బిసిలకు జగన్ స్థానిక సంస్థల్లో 50% పదవులిస్తామని అధికారంలోకి వచ్చి, బిసిల నిధులను దారి మళ్లించారు.




LISTEN

బిసి మహిళలపై అసభ్యంగా పోస్టులు పెట్టినా, నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది ఈ ప్రభుత్వం. తమ సామాజికవర్గంపై పోస్టులు పెడితే అరెస్టు, టార్చర్ 'ఇదేం ఖర్మ'

# బ్లాక్ మార్కెట్‌కు రేషన్ బియ్యం

## కార్డుదారుల్లో ఆందోళన




పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారిపడు తున్నాయి. అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ దందా యథేచ్ఛగా కొనసా గుతోందన్న విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా రేషన్ డీలర్లే లబ్దిదారులకు కేజీకి ఎనిమిదో, పదో ఇచ్చి బియ్యాన్ని హస్తగతం చేసు కుంటున్నారు. పేదల నుంచి సేకరిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని దళారులు రైసు మిల్లులకు, పౌల్ట్రీ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఈ అక్రమ దందా నిత్యకృత్యంగా మారింది. మరో వైపు ప్రభుత్వమే రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటుందని బహిరంగ రహస్యం.అంతేకాకుండా కేంద్రం ఇచ్చే ఉచిత బియ్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులకు ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తుందని ప్రజల అభిప్రాయం. కొన్నిచోట్ల రెండో విడత ఇచ్చే బియ్యం ఇవ్వడం లేదని కార్డుదారులు వాపోతున్నారు. స్థానిక నేతల అండదండలతో రేషన్ బియ్యమే కాకుండా రేషన్ అందించే వాహనాలను సైతం తమ సొంత పనులకు వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. కార్డుదారులు 'ఇదేం ఖర్మ' అని అనుకుంటున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

# వ్యవసాయం

పట్టుసాగు నెలలోపే చేతికొస్తుంది. ఈ లెక్కన ఏడాదికి తొమ్మిది నుంచి పది పంటలు తీసే అవకాశం ఉంది. నెలనెలా లక్షల్లో సంపాదించొచ్చు. చీడపీడల బెడద ఉండదు. పెట్టుబడి చాలా తక్కువ.



# పట్టు బిగిస్తున్నారు

## మల్బరీసాగుతో లాభాలు గడిస్తున్న అన్నదాతలు

సంప్రదాయానికి భిన్నంగా వ్యవసాయంలోనూ నెలనెలా ఆదాయం వచ్చేలా సిద్దిపేట జిల్లా రైతులు పట్టుసాగులో రాణిస్తున్నారు. పట్టు పురుగుల పంటకాలం నెల రోజులు. ఈ లెక్కన ఏడాదికి తొమ్మిది నుంచి పది పంటలు తీసే అవకాశం ఉంది. వంద గుడ్లను రూ.800తో బెంగళూరులో కొనుగోలు చేస్తున్నారు. ఈ పట్టుగుడ్లను బ్లాక్ క్లాత్ లేదా పేపర్ చట్రాల్లో పొదిగిస్తారు. ఒక్కోగుడ్డు నుంచి 500లకు పైగా పిల్లలు బయటికి వస్తాయి. ఈ పురుగులను పెంచడానికి ప్రత్యేకంగా షెడ్‌లు నిర్మించుకోవాల్సి ఉంటుంది. వీటికి మల్బరీ ఆకులను మేతగా వేస్తారు. పురుగు పెరిగే కొద్దీ మేతను ఎక్కువగా తీసుకుంటుంది. నాలుగో దశ తర్వాత కండెకు పురుగును వేరుచేస మార్కెట్‌కు తరలిస్తారు. కిలోకు రూ.700 నుంచి రూ.750 ధర పలుకుతోంది. 250 గుడ్లతో పట్టు పురుగుల పెంపకం చేపడితే రూ.లక్షకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. పెట్టుబడి ఖర్చులు రూ.10 వేలు తీసేసినా రూ.90 వేల వరకు మిగులుతుంది.





ముందు జాగ్రత్త

### పచ్చిరొట్టతో భూసారం పెంచేద్దాం

సేంద్రియ విధానంతో పోల్చుకుంటే రసాయనాలతో సాగు చేస్తున్న రైతులు ఎక్కువ ఉన్నారు. ఈ క్రమంలోనే ఎక్కువ శాతం రైతులు జరిగే పరిణామాలను ఆలోచించకుండా. జరుగుతున్న కాలుష్యాన్ని గుర్తించకుండా ఈ విధానంలో సాగుచేస్తున్నారు. వారికి తెలియకుండానే రసాయనాలతో తమ భూసారాన్ని తగ్గించుకుంటున్నారు. మరి తగ్గిన భూమి సారం పెరగాలంటే ఎలా? మీరే స్వయంగా భూసారాన్ని పెంచుకోవచ్చు, ప్రతి పంట ముందు పశుపేడ చల్లుకుంటే తక్కువ వ్యవధిలోనే సారం పెరగుతుంది. ముఖ్యంగా పచ్చిరొట్ట ఎరువులతో కూడా సులభంగా భూసారం పెంచుకోవచ్చు, పచ్చిరొట్టతో భూసారం పెరగడం మాత్రమే కాకుండా. మీకు ఎంతోకొంత ఆదాయం వస్తుంది. జీలుగుసాగు చేసి భూసారాన్ని సులభంగా పెంచుకోవచ్చు. అంతే కాకుండా జనుము, జీలుగ, పిల్లిపెసర, వెంపలిని భూమిలో దున్నడం ద్వారా కూడా భూసారం త్వరగా పెరుగుతుంది.

హెల్ప్‌డెస్క్

### తొందరపడి నష్టపోవద్దు



వరి మాగాణుల్లో కోతలు మొదలయ్యాయి. ఇప్పటికే కల్లంలో ఆరబెడుతున్నారు. రైతులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సరైన తేమ శాతం లేకుంటే.. మళ్లీ ఆరబెట్టమని కూడా చెప్తారు. దళారీలు వడ్లు విక్రయించిన వారం గడువులోనే డబ్బు కూడా రైతులకు ఇస్తుండటంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అక్కడక్కడా కొనుగోళ్లు జరుపుతున్నప్పటికీ, ఆ డబ్బు ఎన్ని రోజులకు వస్తుందనే నమ్మకం రైతులకు లేకుండా పోతుంది. దీంతో ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తున్నారు. ఇదంతా చూస్తే రైతులు నష్టపోతున్నారనే చెప్పాలి. కాబట్టి రైతులు తొందరపడి నష్టపోవద్దు.



పంట ధరలు

| | |
|---|---|
| ఉల్లిపాయలు | 23 |
| టమోటా | 14 |
| పచ్చిమిరపకాయలు | 20 |
| బీట్‌రూట్ | 24 |
| క్యారెట్ | 25 |
| బంగాళాదుంప | 30 |
| క్యాబేజీ | 15 |
| అల్లం | 82 |
| వంకాయలు | 14 |
| దోసకాయ | 30 |
| వెల్లుల్లి | 102 |

### తక్కువ భూమిలో ఎక్కువ లాభం పొందండి

రైతుల్లో కొద్దిపాటి భూమిలో ఎక్కువ లాభం ఎలా పొందాలనే ఆలోచనతో ఉండాలి. తక్కువ భూమి ఉంది కదా అని నిరాశ చెందకూడదు. మీరు సాగుచేసే ప్రతి పంట ఎంతోకొంత ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది. ఈ క్రమంలోనే నర్సరీ మొదలుపెట్టి తక్కువ భూమిలో కూడా ఎక్కువ లాభాలు పొందవచ్చు. ప్రస్తుతం ఎక్కువ భూమి ఉన్న రైతులు మామిడి, జామ, బత్తాయి, డ్రాగన్, సపోటా వంటి తోటలు సాగు చేస్తున్నారు. సాగుదారులు బయటి ప్రదేశాల నుంచి మొక్కలను దిగుమతి చేసుకుంటారు. కాబట్టి మీరే స్థానికంగా నాణ్యమైన మొక్కలను పెంచగలిగితే మీ వద్దనే వారు కొనుగోలు చేస్తారు. దీంతో స్థానికంగా మీరు కూడా మంచి లాభాలు పొందవచ్చు. మీవద్దకు రైతు రావాలంటే వారు ఏ రకమైన మొక్కలను పెంచాలనుకుంటున్నారో అంచనా వేయాలి. ఆ తరువాత ఇదివరకే నర్సరీలు చేపట్టిన వారి వద్దకు వెళ్లి, వారి అనుభవాలు తెలుసుకున్న తరువాతనే నర్సరీలను ప్రారంభించండి.



చైతన్యరథం
https://www.telugudesam.org/

గుజరాత్‌లో బిజెపి విజయం కర్ణాటకకు దిక్సూచీ కాదు. కర్ణాటకలో మోదీ మ్యాజిక్ సాగదు. గుజరాత్ రాజకీయాలకు కర్ణాటక రాజకీయాలకు సంబంధం లేదు.

-కుమారస్వామి, మాజీ ముఖ్యమంత్రి





# కొలీజియం వివరాలు వెల్లడించం ఆర్‌టీఐ కార్యకర్త పిటిషన్ కొట్టివేత

సమాచార హక్కు చట్టం కింద 2018 డిసెంబర్ 12న జరిగిన కొలీజియం సమావేశ వివరాలను వెల్లడించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. న్యాయమూర్తుల నియామకంపై 2018లో జరిగిన కొలీజియం సమావేశంలో అజెండా, నిర్ణయాలు, తీర్మానం కాపీలను కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం తిరస్కరించింది. కొలీజియం సమావేశంలో ఏది చర్చించినా అది పబ్లిక్ డొమైన్‌లో ఉండదని, 'తుది నిర్ణయాన్ని మాత్రమే అప్‌లోడ్ చేయాల్సి ఉంటుం'దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2018 డిసెంబరు 12న జరిగిన సుప్రీం కోర్టు కొలీజియం సమావేశంలో కొందరిని పెంచడంపై కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు చెబుతున్నప్పుడు 2018 డిసెంబరు 12న జరిగిన సుప్రీం కోర్ట్ కొలీజియం అజెండాను కొట్టివేయాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఆర్‌టీఐ కార్యకర్త అంజలీ భరద్వాజ్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. ఈ కేసు విచారణ సందర్భంగా శుక్రవారం న్యాయమూర్తులు, కొలీజియం సమావేశానికి హాజరైన న్యాయ మూర్తుల్లో ఒకరి ఇంటర్వ్యూ ననుసరించి పిటిషనర్ 'కథనాలపై ఆధారపడ్డారని' పేర్కొంది. 'కొన్ని చర్చలు జరిగి ఉండవచ్చు, కానీ అవి తుది నిర్ణయమని చెప్పలేము. తుది తీర్మానం మాత్రమే నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకుంటుం'దని వ్యాఖ్యానించింది. మాజీ న్యాయ మూర్తి ప్రకటనలపై వ్యాఖ్యానించకూడదని న్యాయస్థానం తెలిపింది.

మర్యాద

## సోనియా గాంధీకి మోడీ జన్మదిన శుభాకాంక్షలు

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. 'శ్రీమతి సోనియా గాంధీజీకి జన్మదిన శుభాకాంక్షలు. ఆమె దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా జీవించాలని ప్రార్థిస్తున్నా'నని మోదీ ట్వీట్ చేశారు.




పాలనకు

## ఐదేళ్లలో మోదీ విదేశీ పర్యటనకు రూ.239 కోట్లు

గత ఐదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ వివిధ దేశాల పర్యటనలకు రూ.239 కోట్ల కంటే తక్కువ ఖర్చు చేశారని ప్రభుత్వం రాజ్యసభలో తెలిపింది. విదేశాలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో ప్రధాని మోదీ 36 విదేశీ పర్యటనలు చేశారని విదేశాంగ మంత్రి మురళీధరన్ తెలియజేశారు.



ప్రమాదం

## గ్యాస్ సిలెండర్ పేలి 5గురు మృతి

పెళ్లి ఇంట్లో వంటగ్యాస్ సిలెండర్ పేలడంతో ఐదుగురు మృతి చెందగా, 49 మంది గాయపడినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. గురువారం జరిగిన పేలుడు తాకిడికి రాజస్థాన్ షేర్‌గఢ్ సబ్ డివిజన్‌లోని భుంగ్రా గ్రామంలోని ఇంటి భాగం కూలి పోయిందని వారు తెలిపారు. గాయపడిన వారిలో కొందరికి 80 నుంచి 100 శాతం కాలిన గాయాలయ్యాయని తెలిపారు.

అలజడి

## హిమాచల్ సీఎం పదవిపై కాంగ్రెస్‌లో ముదిరిన వివాదం



హిమాచల్ ప్రదేశ్ తదుపరి సీఎంపై ఉత్కంఠ కొనసాగుతుండగా కీలక పదవిపై కాంగ్రెస్ నేతల్లో కీచులాటలు ఊపందుకున్నాయి. సీఎం రేసులో ముగ్గురు నేతలు పోటీపడుతుండటంతో ఎంపిక పరిశీలకులకు తలనొప్పిగా మారింది. హిమాచల్ మాజీ సీఎం వీరభద్ర సింగ్ భార్య ప్రతిభా సింగ్ సీఎం పదవిపై ఆశలు పెట్టుకోగా, సీఎల్పీ మాజీ నేత ముఖేష్ అగ్నిహోత్రి, పార్టీ ప్రచార కమిటీ చీఫ్ సుఖ్వేందర్ సింగ్ సుఖు కూడా రేసులో నిలిచారు. ఎవరికి వారు తమకే ఎమ్మెల్యేల మద్దతు ఉందని చెబుతున్నారు. మరోవైపు సిమ్లాలో పరిశీలకుడిగా వచ్చిన చత్తీస్‌ఘఢ్ సీఎం భూపేష్ బఘేల్ కాన్వాయ్‌ను ఒబెరాయ్ సిసిల్ హోటల్ వెలుపల ప్రతిభా సింగ్ మద్దతుదారులు అడ్డుకున్నారు.

బాధ్యత

## భారత సిబ్బంది విడుదలకు కృషి: మంత్రి జైశంకర్

ఆగస్టు నుంచి నైజీరియాలో నిర్బంధంలో ఉన్న 16 మంది భారతీయ సిబ్బందిని వెంటనే విడుదల చేయించడానికి భారత్ ప్రయత్నిస్తోందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. నైజీరియా, భారతదేశం న్యాయపరమైన అవసరాలను పూర్తి చేయడానికి కలిసి పనిచేస్తున్నాయని మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. నార్వేజియన్ జెండాతో కూడిన ఓడ ఎంటీ హీరోయిక్ ఇడూన్ 16 మంది సిబ్బందిని నైజీరియా అంతర్జాతీయ సముద్రాలలో అదుపులోకి తీసుకున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

యుద్ధాన్ని ఆపాలా, వద్దా అని నిర్ణయించుకోవాల్సింది ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీనే. అయితే, క్రిమియాను రష్యాలో అంతర్భాగంగా ఉక్రెయిన్ గుర్తించాలి.
– డిమిత్రీ పెస్కోవ్, క్రెమ్లిన్ అధికార ప్రతినిధి





LISTEN

కువైట్‌లో శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్ ప్రదర్శిస్తున్న ప్రవాసాంధ్రులు. అన్ని ఏరియాల నుంచి పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు హాజరయ్యారు.

# లాస్ ఏంజెల్స్ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడిగా 'వెంకట్ ఆళ్ల'

తెలుగుదేశం పార్టీ 40 యేళ్ల చరిత్రలో మొట్టమొదటిసారిగా అమెరికా తో సహా వివిధ దేశాలలోని అనేక పట్టణాలకు ఎన్ఆర్ఐ టీడీపీ కమిటీలను ప్రకటించింది. రాబోవు రెండు సంవత్సరాలలో ఈ కమిటీలు తెలుగు రాష్ట్రాలలోని రాష్ట్ర, జిల్లా, గ్రామ కమిటీలతో అనుసంధానమై పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయబోతున్నాయి. ఈ కమిటీ ముఖ్య ఉద్దేశ్యం అనేక దేశాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ అభిమానులను, సానుభూతిపరులను ఒక తాటిపైకి తీసుకువచ్చి, ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని కూలగొట్టి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం టిడిపిని అధికారంలోకి తీసుకురావడం. అందులో భాగంగా లాస్ ఏంజలెస్ ఎన్నారై ఎగ్జిక్యూటివ్ కమిటీని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించడం జరిగింది. వెంకట్ ఆళ్ల అధ్యక్షులుగా, సురేష్ అంబటి ఉపాధ్యక్షులుగా, రాహుల్ వాసిరెడ్డి సెక్రెటరీగా, విష్ణు అటుకారి ట్రెజరర్‌గా, హేమకుమార్ గొట్టి సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా, చందు సంగినేని రీజనల్ కౌన్సిల్ రిప్రజెంటేటివ్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ ఆళ్ల మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో ఈ బాధ్యతని అప్పగించిన జయరాం కోమటి మరియు డాక్టర్ రవి వేమూరిలకు ధన్యవాదాలు చెపుతూ, లాస్ ఏంజలెస్ ప్రాంతంలో ఉన్న పార్టీ అభిమానులను, ఒక్క తాటి మీదకు తెచ్చి, చంద్రబాబు ని మరల ముఖ్యమంత్రిని చేయడంలో తమ వంతు కృషి చేస్తామని ప్రకటించారు.

మద్దతుగా..

## బహిరంగ ఉరి సరైనదే

ఒక వ్యక్తిని బహిరంగంగా ఉరి తీయడంపై ఎదురుదెబ్బ తగిలిన తరువాత, తాలిబన్ తన చర్యలను సమర్థించుకుంది. అంతర్జాతీయ విమర్శలను అఫ్ఘనిస్థాన్ అంతర్గత విషయాల్లో నిందనీయమైనవని, ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోవడమేనని వ్యాఖ్యానించింది. మరణ శిక్షలు అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయని, ఇస్లాం, అఫ్ఘనిస్థాన్ గురించి అవగాహన లేక విమర్శిస్తున్నారని తాలిబన్ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ పేర్కొన్నారు.

## ఉక్రెయిన్‌కు సాయం

రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్‌కు అమెరికా 275 మిలియన్ డాలర్లను సాయంగా ప్రకటించింది. ఇందులో భాగంగా రష్యాతో జరుగుతున్న యుద్ధంలో డ్రోన్లను గుర్తించి ఎదుర్కోవడానికి అందులో ఉపయోగించేందుకు మందుగుండు సామగ్రి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు అమెరికా సంసిద్ధత తెలిపింది. ఉక్రెయిన్ మౌలిక సదుపాయాలు దెబ్బతింటున్న ప్రస్తుత తరుణంలో అండగా నిలుస్తామని పేర్కొంది.



ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్‌లో మొదటి వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బీమా పరిశ్రమలో భారతీయ సంతతికి చెందిన సుష్మితా శుక్లా నియమితులయ్యారు. 54 ఏళ్ల శుక్లా 2023 మార్చిలో ఆ బాధ్యతలు స్వీకరిస్తారు. ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ గవర్నర్ల బోర్డు ఆమోదించింది.

ఆశాభావం

## మరో మహాశక్తిగా అవతరించనున్న భారత్: అమెరికా

భారత్ మరో మహాశక్తిగా అవతరించనుందని వైట్‌హౌస్ ఆసియా కో–ఆర్డినేటర్ కర్ట్ క్యాంప్‌బెల్ తెలిపారు. 21వ శతాబ్దంలో భారత్‌తో అమెరికాకు ముఖ్యమైన ద్వైపాక్షిక సంబంధం ఉందని వాషింగ్టన్‌లో నిర్వహించిన ఆస్పెన్ సెక్యూరిటీ ఫోరం సమావేశంలో పేర్కొన్నారు.



నియంత్రణ

## రష్యా, చైనాలపై కొత్త ఆంక్షలకు అమెరికా యోచన

బీజింగ్ సముద్ర ప్రభావాన్ని విస్తరించడానికి చైనా తన ఫిషింగ్ ఫ్లీట్‌ను ఉపయోగిస్తోందనే ఆరోపణల మధ్య పసిఫిక్‌లో చట్ట విరుద్ధమైన ఫిషింగ్ చేస్తున్న 170 చైనీస్ సంస్థలను లక్ష్యంగా చేసుకునేందుకు రష్యా, చైనా దేశాలపై కొత్త ఆంక్షలు విధించాలని అమెరికా యోచిస్తోంది. రష్యా రక్షణ పరిశ్రమ సంస్థలను కూడా లక్ష్యంగా చేసుకుని ఆంక్షలు విధింపు ఉంటుందని తెలుస్తోంది.

# చిత్రం

చైతన్యరథం

https://www.telugudesam.org/

'ఏ చిత్రం చేసినా, విజయం సాధిస్తుందన్న నమ్మకంతోనే చేస్తాము. ప్రతి సినిమాకీ ఒకే రీతిలో కష్టపడతాం. నా స్థాయి పెంచుకోవాలంటే ఇప్పుడు నేనొక పెద్ద థియేట్రికల్ హిట్ అందించాలి.'

\- సత్యదేవ్, నటుడు





**25**

యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'పఠాన్' చిత్రం రిపబ్లిక్ డే సందర్భంగా వచ్చే ఏడాది జనవరి 25న రిలీజ్ కానుంది.



## నా వ్యక్తిగత జీవితం ప్రజలకు అవసరం లేదు

కథానాయిక రష్మిక మందన్న తనపై ఎలాంటి నిషేధం లేదని స్పష్టం చేసింది. కన్నడ చిత్ర పరిశ్రమ తనపై నిషేధం విధించిందని గత కొద్దిరోజులుగా సోషల్‌మీడియాలో ప్రచారం అవుతున్న వార్తల్ని ఖండించింది. 'కాంతార' సినిమా విషయంలో తనపై కొందరు అత్యుత్సాహం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. "కాంతార' సినిమా చూసిన వెంటనే చిత్ర బృందానికి మెసేజ్ పెట్టాను. నా వ్యక్తిగత జీవితం గురించి ప్రజలకు ఏమాత్రం అవసరం లేదు. అయితే వృత్తిపరంగా మాత్రం నేను ఏం చేస్తున్నానో ప్రజలకు తెలియజేయడం నా బాధ్యతగా భావిస్తా. నటీనటుల మధ్య ఏం జరుగుతుందో బయటి ప్రపంచానికి తెలియదు. నా వ్యక్తిగత విషయాలను బయటకు వెల్లడించలేను. మెసేజ్‌లు బయటకు చూపించలేను' అని రష్మిక మందన్న పేర్కొంది.



## మాస్ ఎంటర్‌టైనర్ బాలకృష్ణ తాజా సినిమా

బాలకృష్ణ నటిస్తున్న తాజా సినిమా గురువారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని షైన్‌స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి అగ్ర నిర్మాత అల్లు అరవింద్ క్లాప్‌నివ్వగా, దిల్ రాజు కెమెరా స్విచ్ఛాన్ చేశారు. కె.రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. 'మునుపెన్నడూ చూడని విధంగా బాలకృష్ణను సరికొత్త పంథాలో ఆవిష్కరించే చిత్రమిది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఆయన అభిమానుల్ని అలరిస్తుంది. బాలకృష్ణ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని దర్శకుడు కథను సిద్ధం చేశాం' అని అని చిత్రబృందం పేర్కొంది.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య 3వ వన్డే మ్యాచ్ డిసెంబర్ 10న జరగనుంది.




## ప్రణయ్‌కు మళ్లీ నిరాశ బీడబ్ల్యూఎఫ్ సెమీస్ రేసు నుంచి ఔట్

బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ పోరు దాదాపు ముగిసింది. గురువారం జరిగిన గ్రూపు రెండో మ్యాచ్‌లో ప్రణయ్ 21-23, 21-17, 19-21 స్కోరుతో చైనాకు చెందిన గువాంగ్ జూ చేతిలో ఓడిపోయాడు. తొలిగేమ్‌లో రెండు మ్యాచ్ పాయింట్లు కాచుకుని, రెండో గేమ్‌ను గెలుచుకుని స్కోరు సమం చేసిన ప్రణయ్ చివరి గేమ్‌లోనూ గట్టి పోటీ ఇచ్చాడు. ప్రణయ్‌కిది వరుసగా రెండో ఓటమి కావడంతో సెమీస్ అవకాశాలు దాదాపు మూసుకుపోయాయి.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x బంగ్లాదేశ్

(ఉ.11.30 నుంచి)

## నేడు బంగ్లాదేశ్‌తో చివరి వన్డే: ఆ ముగ్గురికీ అవకాశం లేనట్లే




బంగ్లాదేశ్‌తో జరగబోయే మూడో చివరి వన్డేలో టీమిండియా ప్లేయర్లు రోహిత్ శర్మ, దీపక్ చాహర్, కుల్దీప్‌సేన్ ఆడట్లేదని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తెలిపింది. ఈ ప్రకటన క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరుస్తోంది. నిజానికి నిన్నటి సెకండ్ వన్డేలో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ వీరోచిత పోరాటం చేశాడు. మ్యాచ్ కొద్దిలో ఓడిపోయినా గాయం నొప్పిని భరిస్తూ టీమిండియా విజయం కోసం రోహిత్‌శర్మ చివరి వరకు పోరాడాడు. ఐతే ఆ గాయమే అతన్ని మూడో వన్డేకి దూరం చేస్తోందని తెలుస్తోంది. దీపక్ చాహర్, కల్దీప్‌సేన్ అంచనాలకు తగ్గట్టుగా రాణించలేకపోతున్నారు. ఫలితంగా మూడు వన్డేల సిరీస్‌లో ఇప్పటికే రెండు మ్యాచ్‌లు గెలిచి బంగ్లాదేశ్ సిరీస్ విజేతగా నిలిచింది. ఈ పరిస్థితుల్లో ఈనెల 10న జరిగే మూడో వన్డేలో గెలిచి పరువు నిలుపుకోవాలని టీమిండియా భావిస్తోంది. ఐతే ఈ మ్యాచ్‌లో రోహిత్‌శర్మ ఆడడం లేదనే అనే అంశం అభిమానులను నిరాశ పరుస్తోంది. ఇలాగైతే మూడో వన్డే కూడా ఓడిపోతారేమో అనే సందేహాలు కలుగుతున్నాయి. బంగ్లాదేశ్ లాంటి జట్టుతో సిరీస్ వాష్ అవుట్ అయితే అది టీమిండియా పరువు పోయినట్టే. దీనితో నేడు జరిగే మ్యాచ్ ఎలా ఉంటుందో అనేది క్రికెట్ అభిమానులలో ఉత్కంఠ రేపుతోంది.

చైతన్యరథం



> మూడేళ్లు గడిచినా, 3 రాజధానుల్లో ఎక్కడైనా ఒక్క ఇటుకైనా పేర్చారా? ఇప్పుడేమో ఆంధ్రా, తెలంగాణ కలిస్తే అభివృద్ధిలో ముందుంటాం అంటారా? వైసీపీ బదులుగా జగన్ డ్రామా కంపెనీ అని పెడితే బాగుంటుంది.
>
> - గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్యే

# 'మాండూస్' తుఫాను హై అలర్ట్

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫానుగా మాండూస్ మరింత బలపడింది. శ్రీలంకలోని జాఫ్నాకు తూర్పు ఆగ్నేయంగా, చెన్నైకి 440 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ వాయువ్య దిశగా పయనిస్తోంది. శనివారం ఉదయం నుంచి క్రమంగా బలహీనపడుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ అర్ధరాత్రి మహాబలిపురం సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో 65 నుంచి 85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయనున్నాయి. శని, ఆదివారాలు ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య కడప జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జాలర్లను వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు.






## బిసిలకు రాజకీయ అధికారం టిడిపితోనే : గురుమూర్తి

బీసీలకు రాజకీయ అధికారం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందని, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఎన్టీఆర్ చలవేనని, ఆ పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. విజయవాడలోని టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌ను చూసి ప్రజలు పారిపోతుంటే, చంద్రబాబు సభలకు పోటెత్తుతున్నారని చెప్పారు. చంద్రబాబు పొన్నూరులో "ఇదేమి ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమం పెడితే ఆ సభకు ప్రజలు నీరాజనాలు పట్టడంతో తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్ అది చూసి జీర్ణించుకోలేక నిద్ర పట్టక బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. 7న వైసీపీ నేతలు నిర్వహించిన జయహో బీసీ సభకు బస్సుల్లో బలవంతంగా జనాలను ఎక్కించి, నానా తంటాలు పడ్డారని అన్నారు. జగన్ ప్రసంగం మొదలుపెట్టడంతో గోడలు, బారికేడ్లు, గేట్లు దూకి పారిపోయారని చెప్పారు. ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో 20 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తే, చంద్రబాబు 34 శాతం రిజర్వేషన్లు పెంచారని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలు పోటీ చేయకుండా రిజర్వేషన్లు తగ్గించిన ఘనుడు జగన్ అని అన్నారు. ఎవరిని ఉద్ధరించడం కోసం 56 కార్పోరేషన్లు పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## సంక్షిప్తం

### పర్యటన రద్దు

బాపట్ల జిల్లా చీరాలలో శనివారం జరగనున్న చంద్రబాబు పర్యటన రద్దయ్యింది. వర్షాల కారణంగా కార్యక్రమం రద్దు చేసుకున్నట్టు టీడీపీ వర్గాలు తెలిపాయి. శుక్రవారం బాపట్ల సభ అనంతరం చంద్రబాబు హైదరాబాద్ తరలివెళ్లారు.

### ఆందోళన

విజయవాడ ధర్నా చౌక్ వద్ద డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు నిరసనకు దిగారు. తక్షణమే తమకు నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దస్త్రంపై సీఎం సంతకం పెట్టి ఆరు నెలలైనా నియామకపత్రాలు ఇవ్వలేదని వాపోయారు.

### బలిపీఠం

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో పలు ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్తు తొలగించారు. రూ.1.17 కోట్ల మేర బకాయిలు చెల్లించలేదని విద్యుత్ శాఖ అధికారులు సరఫరా నిలిపివేశారు. కలెక్టరేట్‌కు సైతం రూ.2.39.335 విద్యుత్ బిల్లు చెల్లించాలని నోటీసులు అందజేశారు.

### సాధన కోసం

ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం కడపలో పాదయాత్ర నిర్వహించారు. ఉక్కు ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలని టీడీపీ, సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, సీపీఐ నాయకులు నారాయణ, రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.



LISTEN

మంగళగిరి నియోజకవర్గంలో భారీ వర్షంలోనూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న నారా లోకేష్

ఆవేదన

## దళితులకు మాట్లాడే హక్కు లేదా?: కమలమ్మ



దళితులకు ప్రజాస్వామ్యంలో, రాజ్యాంగ బద్ధంగా మాట్లాడే హక్కులేదా అని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొంకతి కమలమ్మ ప్రశ్నించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ తాడిపత్రి ఎమ్మెల్యేను చదువుకోమని చెప్పినందుకే నన్ను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. వైసిపి నేతల అండతోనే డీఎస్పీ చైతన్య అవమానకరమైన కేసుల్లో ఇరికించాలని చూశారని ఆవేదన వ్యక్తం చేశారు.

స్పందన

## పెనుమల్లిలో లోకేష్ పర్యటన

దుగ్గిరాల మండలం పెనుమల్లిలో నిర్వహించిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు.

మంత్రి పదవులకు 10వ తరగతి చదువు అర్హత అవసరం లేదు. దుల్హన్ పథకానికి మాత్రం 10వ తరగతి చదువుకుని ఉండాలంట. టిడిపి వచ్చిన తరువాత మళ్లీ దుల్హన్ పథకం తీసుకువస్తా.



https://www.telugudesam.org/

LISTEN

మేలుకొలుపు

దుల్హన్

## తెదేపా వస్తే మళ్లీ దుల్హన్ పథకం

2014 తరువాత దుకాన్ మకాన్, దుల్హన్ పథకం తీసుకు వచ్చామని, వాటన్నింటినీ ఈ సిఎం వచ్చిన తరువాత రద్దు చేశారని చంద్రబాబు అన్నారు. టిడిపి వచ్చిన తరువాత మళ్లీ దుల్హన్ పథకం ప్రవేశపెడతామని చెప్పారు. జగన్ రెడ్డిలా మోసం చేయనని అన్నారు. దుల్హన్ పథకం కింద లక్ష ఇస్తామని హామీ ఇచ్చారు.

అవకాశం

## విదేశీ విద్య కోల్పోయిన ముస్లిం యువత

మైనారిటీ పిల్లల్లో ఉన్నత చదువులు అవసరం అని విదేశీ విద్య పథకం పెట్టామని టిడిపి అధినేత చెప్పారు. దీంతో దేశ విదేశాల్లో మన పిల్లలు మంచి ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. ముస్లింలకు విదేశీ విద్యతో మంచి అవకాశాలు సృష్టించే ప్రయత్నం చేశామన్నారు. ఇప్పటి పథకాన్ని ఆపేసి, వైసిపి ప్రభుత్వం ముస్లిం యువతకు అన్యాయం చేసిందని అన్నారు.

అన్ని విధాలా

## అన్ని రకాలుగా నష్టపోయిన మైనారిటీలు

జగన్ ప్రభుత్వంలో తమకు జరుగుతున్న అన్యాయాలను ముస్లింలు చంద్రబాబు ఎదుట ఎండగట్టారు. విదేశీ విద్యను నిలిపేశారని పలాం చెప్పాడే, తన రేషన్ కార్డు తీసేశారని విద్యార్థినికి చెందిన పర్వీన్ తెలిపారు. ఉచిత ఇసుక విధానం తీసేయ్యడం వల్ల తాము ఎలా నష్టపోయిందీ పలువురు ముస్లిం సోదరులు చెప్పారు. ఆటోమొబైల్ రంగం కుదేలైందని వాపోయారు.



LISTEN

గుంటూరు జిల్లా పొన్నూరులో మైనారిటీ సోదరులతో చంద్రబాబు ఆత్మీయ సమావేశం

# ముస్లిం సోదరులకు తీవ్ర అన్యాయం చేస్తున్న వైసిపి ప్రభుత్వం

అన్యాయం

తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం సోదరుల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం పద్ధతి ఆపేసిందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరులో మైనారిటీ సోదరులతో ఆత్మీయ సమావేశంలో టిడిపి జాతీయ అధ్యక్షులు శుక్రవారం పాల్గొన్నారు. ఇప్పుడు పథకాలు అడిగితే కేసులు పెడుతున్నారని అన్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాంపై తప్పుడు కేసులు పెడితే భయపడి కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. రాష్ట్రంలో

హామీ

## రిజర్వేషన్లు కాపాడతాం

ముస్లింల రిజర్వేషన్లు కాపాడే బాధ్యత నేను తీసుకుంటాను. సుప్రీం కోర్టులో దీని కోసం మీ తరుపున పోరాడుతాను అని టిడిపి అధినేత హామీ ఇచ్చారు. మసీదులకు స్థలాల విషయంలో కూడా చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఎప్పుడైనా ఇలాంటి తప్పుడు కేసులు చూశారా? అని ప్రశ్నించారు. నాడు మనం మొదలు పెట్టిన మసీదులు, షాదీఖానాలు పూర్తి చెయ్యలేదు. వక్ఫ్ బోర్డు భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే ముస్తఫా, వక్ఫ్ బోర్డు అస్తులను కొట్టేస్తున్నారు. రాష్ట్రంలో 43 మంది ముస్లింలపై భౌతిక దాడులు జరిగాయి. రంజాన్ తోఫాకు డబ్బులు లేవు, దుకాన్ మకాన్ కు డబ్బులు లేవు, విదేశీ విద్యకు డబ్బులు లేవు కానీ సాక్షికి ప్రకటనలు ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయి అని విమర్శించారు.



LISTEN

గుంటూరు జిల్లా పొన్నూరులో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మైనారిటీ సోదరులు

## తొలి నుంచి మైనారిటీలకు మంచి చేసిన టిడిపి

1983లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి, 1985లోనే ముస్లింలకు మైనారిటీ కార్పొరేషన్ పెట్టామని చంద్రబాబు తెలిపారు. ఉర్దూను రెండో అధికారిక భాషగా చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. ముస్లింలు హజ్ యాత్రకు వెళ్లడం కోసం, హైదరాబాద్ లోనే హజ్ హౌస్ కట్టిన విషయం గుర్తుచేశారు. హజ్ యాత్రకు ఆర్థిక సాయం కూడా చేశామన్నారు. హైదరాబాద్ లో, తర్వాత కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ కట్టామన్నారు. పది లక్షల మందికి రంజాన్ తోఫా ఇచ్చిన పార్టీ టిడిపి అని చెప్పారు.

# అధినేత పర్యటన

చైతన్యరథం
https://www.telugudesam.org/



కాంగ్రెస్ అధిష్ఠానంపై డా ఎన్ తులసిరెడ్డి ఆగ్రహించారు. తనను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తొలగించి, మీడియా కోఆర్డి నేషన్ కమిటీ ఇంచార్జ్ గా వేయడంపై మనస్తాపం చెంది ఆ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

అక్రమాలు

జనమద్దతు

## పోలవరంపై చేతులెత్తేసిన జగన్

జగన్ రెడ్డి చేతగాని దద్దమ్మ అని, పోలవరం పూర్తిచేయ లేమని చేతులెత్తేశాడని మాజీ మంత్రి దేవినేని ఉమ అన్నారు. 72శాతం పనులుచేసిన చంద్రబాబుకే ప్రాజెక్ట్ పూర్తిచేసే సత్తా ఉన్నదని స్పష్టం చేశారు. 2021 జూన్, 2021 డిసెంబర్, 2022 డిసెంబర్ అంటూ ముహుర్తాలు చెప్పిన జగన్, చివరకు పోలవరాన్ని 2024 జూన్ నాటికి కూడా నిర్మించలేమని కేంద్రానికి లేఖ రాశారన్నారు.

ఆరాచకం

## చదువుకోమంటే దళిత మహిళను అరెస్టు చేస్తారా ?

వైసీపీ తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి, డీఎస్పీ చైతన్యలు కలిసి ఒక దళిత మహిళపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని టీడీపీ ఏపీ అధ్యక్షుడు కె అచ్చెన్నాయుడు అన్నారు. చదువుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని చదువు కోమని చెప్పిన టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర మహిళా కార్యదర్శి కమలమ్మను అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు.

వేట

## విశాఖ నుంచి పోటీ చేస్తా: లక్ష్మీనారాయణ

తన రాజకీయ భవిష్యత్ పై సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ స్పష్టత ఇచ్చారు. విశాఖ నుంచి పార్లమెంట్ కు పోటీ చేస్తానని చెప్పారు. తన భావాలకు అనుగుణంగా ఉన్న పార్టీ వైపు ఉంటానని అన్నారు. — రెండు రాష్ట్రాలు కలవడం బాగానే ఉంటుందని, కాని రాష్ట్ర విభజన అంశం సుప్రీంకోర్టులో ఉందని చెప్పారు.



LISTEN

పొన్నూరు నియోజకవర్గం చింతలపూడిలో శతాధిక వృద్ధురాలు ధూళిపాళ్ల ఇందిరాదేవి (102) గారిని పలకరించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

ఊరట

## ఏ కొండూరుకు డయాలసిస్ యూనిట్లు

ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ లో 6 పడకల డయాలిసిస్ యూనిట్ ఏర్పాటుకు పాలనా పరమైన అనుమతులు ఇచ్చినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డా. భారతి పవార్ తెలిపారు. జాతీయ జల్ జీవన్ మిషన్ లో భాగంగా ఏ కొండూరు ప్రాంతంలో రక్షిత మంచినీరు అందించడానికి రూ. 38 కోట్లతో పథకాలు సిద్ధమయ్యాయని, అదనపు రూ.27 కోట్లతో పైప్ లైను ద్వారా నీరు అందించే విధంగా కూడా చర్యలు తీసుకుం టామని ఎంపి కేశినేని నానికి మంత్రి తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మరింత ఆలస్యం

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మరింత ఆలస్యం అయ్యే అవకాశాలే ఉన్నాయని కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించింది. పోలవరం ప్రాజెక్టుపై లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ ఎంపీలు కేశినేని నాని, లావు శ్రీకృష్ణదేవ రాయలు, కోటగిరి శ్రీధర్‌లు అడిగిన ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 2024 మార్చి నాటికి, డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ 2024 జూన్ నాటికి పూర్తి కావాల్సి ఉందని అయితే, 2020, 2022 సంవత్సరాల్లో గోదావరికి వచ్చిన వరదల కారణంగా, ప్రస్తుత ప్రతిపాదిత షెడ్యూల్‌లో కొంత జాప్యం జరగవచ్చని మంత్రి సమాధానంలో తెలిపారు. ఇప్పటి వరకు ప్రాజెక్టులో స్పిల్‌వే, ఎగువ కాఫర్ డ్యాం గ్యాప్-3, కాంక్రీట్ డ్యాం, ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం, దయాఫ్రం వాల్ గ్యాప్1 నిర్మాణాలు పూర్తి అయినట్లు మంత్రి వివరించారు. మరో ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం, గ్యాప్1, 3 నిర్మాణం, ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు సహాయ, పునరావాస కల్పన కార్యక్రమాలు వివిధ దశల్లో ఉన్నాయని సమాధానంలో పేర్కొన్నారు. నిర్మాణ పనులను పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపింది.

అక్రమాలు

## పెరిగిన అంచనాలు

2013-14 నాటి ధరల ప్రకారం ప్రాజెక్టు నిర్మాణానికి 29,027.95 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. 2017-18 నాటి ధరల ప్రకారం, నిర్మాణ వ్యయం అంచనా 47,725.74 కోట్లకు పెరిగిందని కేంద్రం అంచనా వేసింది.



LISTEN

బాపట్ల నియోజక వర్గం అప్పికట్లలో ఓ టీ కొట్లో టీ తాగిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

మమేకం

చైతన్యరథం

https://www.telugudesam.org/

జోరు వాన ఒకవైపు, కరెంట్ లేక అంధకారం మరోవైపు. అయినా దుగ్గిరాల మండలం పెదమామిడిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేష్ కి స్థానికులు ఘనస్వాగతం పలికారు.





LISTEN

మంగళగిరి పర్యటనలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి హారతులు

# జోరు వానలోనూ ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్న లోకేష్

పర్యటన

తుఫాన్ ప్రభావంతో ఓ వైపు జోరువాన. మరోవైపు జగన్ సర్కారు దక్షతో పవర్ కట్ చేయించింది. అయినా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటన ఆగలేదు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం పెదమామిడిలో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు. జోరు వానలోనూ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఏళ్లుగా వస్తున్న పెన్షన్లు సైతం తీసేస్తున్నారని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ఆధారా లేని వృద్ధులు అని కనికరం చూపకుండా వైసీపీ ప్రభుత్వం దుర్మార్గం వ్యవహరిస్తోందని లోకేష్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ సరిగా రావడం లేదని పలువురు విద్యార్థులు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు బిల్లులు ఆపేశారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీకి మద్దతు ఇవ్వడంలేదనే కారణంతో తమపై అక్రమ కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. రాష్ట్రంలో ఆకాశాన్నంటుతున్న ధరలు తగ్గాలంటే సీఎం జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

అభిమానం

## చిమ్మచీకట్లోనూ సుస్వాగతం

లోకేష్ పర్యటన ప్రారంభం అవ్వగానే గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపేశారు. చిమ్మచీకటి లోనూ గ్రామంలో తన పర్యటనని లోకేష్ కొనసాగించారు. లోకేష్ పర్యటనకు స్థానికులు బ్రహ్మరథం పట్టారు.

మంగళగిరి జోష్

జోష్

## తెలుగుదేశంలో జోరందుకున్న చేరికలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీల నుంచి తెలుగుదేశం పార్టీలో చేరికలు జోరందుకున్నాయి. తెలుగుదేశం పార్టీ పట్ల రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజాదరణకి ఈ చేరికలు నిదర్శనం. మంగళగిరి నియోజకవర్గంలో ప్రజలతో నారా లోకేష్ మమేకమవుతున్న తీరు, సమస్యల పరిష్కారానికి చూపుతున్న చొరవతో అందరి చూపు తెలుగుదేశం వైపే.



చేరికలు

## టిడిపిలో చేరిన మాజీ సర్పంచ్ బయ్యాల

ఉండవల్లి నివాసంలో శుక్రవారం నారా లోకేష్ సమక్షంలో తాడేపల్లి టౌన్ 6వ వార్డు సీపీఎం నాయకుడు, మాజీ సర్పంచ్ బయ్యాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. మహిళలు, యువతకి పసుపు కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి లోకేష్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి టౌన్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



LISTEN

మంగళగిరిలో దుగ్గిరాల మండలం పెదమామిడిలో టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటన సందర్భంగా వెల్లువెత్తిన అభిమానం



తన పర్యటనలో ముసలమ్మతో ఆప్యాయత పంచుకుంటున్న లోకేష్